# విజయవంతంగా ముగిసిన ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం

**డా.కూరపాటి ప్రదీప్ కుమార్ ,**
**డా. ప్రశాంత్ పాటిల్**





ఖమ్మం:(నగర నిజం బ్యూరో )మార్చి 13,ఖమ్మం : కేర్ హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సహకారంతో యువం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం ఖమ్మం లోని కూరపాటి చిల్డ్రన్స్ ఉమల్టీస్పెషాలిటీ హాస్పిటల్ నందు ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు . జననానికి సంబంధిత హృదయ సమస్యలు , హృదయ స్పందనలో తేడాలు , హృదయంలో రంధ్రాలు , శ్వాస సమస్యలు , శ్వాసనాళ ఇన్ఫెక్షన్లు ఉన్న పిల్లలు ఏడుస్తున్నప్పుడు చర్మం నీలిరంగు అవడం వంటి కేసులు ఈ శిబిరంలో 100 మంది పిల్లలకు ఉచిత కన్సల్టేషన్ మరియు 2డి ఇకో స్క్రీనింగ్ చేయడం జరుగింది . శిబిరానికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు . పుట్టినప్పుడు తీవ్రమైన గుండె సమస్యలు ఉన్న శిశువులకు వెంటనే శస్త్రచికిత్స చేయించుకోవడం అలాగే గతంలో శస్త్రచికిత్స జరిగిన పిల్లలకు అవసరమైన సలహా సూచనలు అందించారు . ప్రతి బిడ్డకీ ఆరోగ్యకరమైన హృదయ స్పందన అవసరం ఎంతైనా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్ ప్రకాష్ రావు పాటిల్ , డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ , డాక్టర్ బ్రహ్మకుమార్ , డాక్టర్ సాధన్ సిద్దార్థ , డాక్టర్ అనిల్ కుమార్ లు పాల్గొన్నారు .

# రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు.రాష్ట్ర సాగు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





ఖమ్మం:(నగర నిజం బ్యూరో)మార్చి -13అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని రాష్ట్ర సాగు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి. గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శు క్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ సచివాలయంలో, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి. లు,పోలీస్ కమిషనర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.పి.జి. గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు.ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు.అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం, అక్రమంగా మళ్లించడం, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్లు ఇదే విధంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు, ఎస్.పి. లు, పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి , గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహా వినియోగదారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని, ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పంటలు ఎండి పోకుండా సాగునీరు సరఫరా పై ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, యాసంగి ధాన్యం సేకరణకు గన్నీ లు, ధాన్యం నిల్వ కు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.జిల్లాల్లో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. రాష్ట్రంలో పామాయిల్ సాగుకు జిల్లాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో 4.96 లక్షల ఎల్. పి.జి. కనెక్షన్లు ఉన్నాయన్నారు. ఆదేశాల మేరకు అన్ని చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో 2.48 లక్షల ఎకరాల్లో వరి సాగు ఉందని, సాగునీరు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని అన్నారు. ధాన్య సేకరణ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. సాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఇర్రిగేషన్ ఎస్ఇ లు ఎం. వెంకటేశ్వర్లు, వాసంతి, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఇర్రిగేషన్ ఇ ఇ అనసీయ, హార్టికల్చర్ అధికారిణి అనిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆభరణాల ప్రదర్శన ఎగ్జిబిషన్ ప్రారంభం




ఖమ్మం (నగర నిజం బ్యూరో )మార్చి 13,ఖమ్మం పోరూంలో మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆభరణాల ప్రదర్శన ప్రారంభమైంది . ఈ ప్రదర్శన మార్చి 21 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు . ప్రత్యేకంగా మగువల అందాన్ని మరింత మైమరిపించేలా లైట్ వెయిట్ జ్యువలరీ సరికొత్త డిజైన్స్ ఇప్పుడు మన ముంగిట మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ తీసుకొచ్చిందని అన్నారు . రోజువారి ఉపయోగానికి లైట్ వెయిట్ జ్యువలరీ మరియు పెళ్ళిళ్ళకు సరికొత్త డిజైన్స్ ఎగ్జిబిషన్లో ప్రత్యేకంగా ప్రదర్శించడం జరుగుతుందని పేర్కొన్నారు . అంతేకాదండోయ్ 18.కట్ (క్యారెట్) జ్యువలరీ కూడా ఈ షోలో ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుంది . ఈ షోలో గోల్డ్ , జేమ్స్టోన్ ఆభరణాల తరుగు పై అప్ టూ 50% మరియు డైమండ్ వేల్యూ పైన 30% వరకు డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు . అదేవిధంగా మన మలబార్ గోల్ట్ అండ్ డైమండ్స్ షోరూం లో కొనుగోలు చేసిన ఆభరణాలకు ఒక సంవత్సరం పాటు ఉచిత ఇన్సూరెన్స్ మరియు లైఫ్ పీమ్ ఫ్రీ మెయింటనెన్స్ సౌకర్యం ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ ఎం.విష్ణు , అసిస్టెంట్ స్టోర్ హెడ్ నిహాడ్ , స్టోర్ మేనేజర్ కిషన్ రావు , అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ విష్ణు , విజయ్ , మార్కెటింగ్ ఇంచార్జి రామ కృష్ణ , కస్టమర్స్ డాక్టర్ రాధికా , భార్గవి , అలేఖ్య , అష్మిత , సుజాత తదితరులు పాల్గొన్నారు .

# దేశంలో గ్యాస్ కొరత కేంద్ర ప్రభుత్వ ముందు జాగ్రత్తలు లేవు..

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీసతీష్**



మొయినాబాద్, మార్చి 13 (నగర నిజం): భారతదేశంలో గ్యాస్ కొరత ఏర్పడడానికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అని చాలా స్పష్టంగా అర్థం అవుతుంద ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీసతీష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతు పశ్చిమ ఆసియా దేశంలో యుద్ధం జరుగుతున్నప్పుడు 16 రోజుల నుంచి యుద్ధం జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు లేకపోవడంతోనే భారతదేశంలో ఉన్న అన్ని వ్యాపార సంస్థలకు గ్యాస్ కొరత ఏర్పడిందన్నారు. నేడు విద్యా సంస్థల్లోని హాస్టల్స్, వ్యాపార హోటల్స్ మధ్యతరగతి కుటుంబాలు ఇంధనం కోసం పడుతున్న బాధలు వర్ణనాహితం అని దీనికి కారణంగా కేంద్ర ప్రభుత్వం ముందు చూపు చర్యలు తీసుకోకపోవడం అని పేర్కొన్నారు. ప్రజా స్వామ్యంలో అత్యున్నతమైనటువంటి పార్లమెంటులో ప్రజల సమస్యల పట్ల ఇంధన కొరత పట్ల చర్చ జరగవలసిన సందర్భంలో పార్లమెంటరీ నాయకుడిగా నరేంద్రమోడీ హాజరుకాకపోవడం సోచ నీయమని అన్నారు. దీని వెనుక అంతర్థాం భారతీయ జనతా పార్టీకి మధ్య తరగతి వారి పట్ల ఉన్న చిత్తశుద్ధి అవగతం అయిందన్నారు. ఇప్పటికైనా భారతదేశంలో ఇంధన కొరత రాకుండా అందరికి సిలిండర్లు, డిజిల్, పెట్రోల్ ఇతర అంశాల పట్ల అందించే విధంగా దేశంపైన ఉందన్నారు. యుద్ధం వలస భారతదేశం పై పడుతున్న భారం ఏదైతే ఉందో దాన్ని ముందు చూపుతో ఆలోచన చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని రంగాలు కుదేలు పడకుండా వాటిని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీపై ఉందని ఇప్పటికైనా ఆదిశగా ఆలోచన చేసి తగు ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన భారతీయ జనతా పార్టీ నరేంద్రమోడీని కోరుతున్నట్లు తెలిపారు.

# రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ,స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**రాబోయే బడ్జెట్‌లో కనీసం 15 శాతం నిధులను విద్యా రంగానికి కేటాయించాలి**
**ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తొలగించాలనే ప్రతిపాదనను విరమించుకోవాలి**
**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బషీర్బాగ్ శాఖ డిమాండ్**






హైదరాబాద్ మార్చ్ 13 (నగరనిజం న్యూస్ );తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబీవీపీ) గోల్కొండ జిల్లా కన్వీనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడానికి కీలకమైన ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ పథకాల కింద రావాల్సిన సుమారురూ.8500 కోట్ల బకాయిలను ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయకపోవడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఎబీవీపీ గోల్కొండ జిల్లా కన్వీనర్ తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ పథకాలపై ఆధారపడి తమ చదువులను కొనసాగిస్తున్నారు. కానీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగా సంవత్సరాల తరబడి బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు మరియు వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాకపోవడంతో అనేక కాలేజీలు విద్యార్థులపై ఫీజులు కట్టాలని ఒత్తిడి తెచ్చి వేధింపులకు పాల్పడుతున్నాయి. ఇది విద్యార్థులపై అన్యాయంగా ఆర్థిక భారం మోపడం మాత్రమే కాకుండా వారి విద్యా హక్కులను కూడా హరించే చర్యగా అభివర్ణించారు.రాబోయే రాష్ట్ర బడ్జెట్ విషయంలో కూడా ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ఎబీవీపీ విమర్శించింది. విద్యార్థుల భవిష్యత్తు దేశ భవిష్యత్తుకు మూలస్తంభం అయినప్పటికీ బడ్జెట్‌లో విద్యకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని పేర్కొంది. అందుకే రాబోయే బడ్జెట్‌లో కనీసం 15 శాతం నిధులను విద్యా రంగానికి కేటాయించాలని ఎబీవీపీ గోల్కొండ జిల్లా డిమాండ్ చేసింది.ఇటీవల రాష్ట్ర విద్యామిషన్ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కూడా ఎబీవీపీ తీవ్రంగా స్పందించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తొలగించాలనే ప్రతిపాదన విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్రమైన దాడిగా ఎబీవీపీ అభివర్ణించింది. ఈ పథకం వల్లనే వేలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం పొందుతున్నారని, అలాంటి పథకాన్ని రద్దు చేయాలనే ఆలోచన పూర్తిగా విద్యార్థుల వ్యతిరేక విధానమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బషీర్బాగ్ నగర కార్యదర్శి సురేందర్, ఎబివిపి లా ఫోరం కన్వీనర్ కౌశ్యాల, నిజాం కలశాల కార్యదర్శి విష్ణు, బషీర్ బాగ్ నగర ఉపాధ్యక్షులు సాయి,రాహుల్,రఘునందన్ పాల్గొన్నారు

# మహిళల భద్రతే లక్ష్యంగా షీ టీంలు పనిచేస్తున్నై షీ టీం ఎస్సై శ్యాంసుందర్




మొయినాబాద్, మార్చి 13 (నగర నిజం): మహిళల భద్రతే లక్ష్యంగా షీ టీంలు పనిచేస్తున్నాయని వేధింపులు జరిగినప్పుడు వెంటనే ఫిర్యాదు చేయాలని షీ టీం ఎస్సై శ్యాంసుందర్ అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జెబీ విద్యా సంస్థల్లోని జెబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల, జెబీఆర్ ఇంజనీరింగ్ కళాశాల, జెబీ ఫార్మసీ కళాశాలల్లో శుక్రవారం మహిళల భద్రత, సురక్షితతపై షీ టీం పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిగత భద్రతతోపాటు వేధింపుల నివారణ, మహిళల రక్షణకోసం షీ టీంలు పనిచేస్తున్నాయని.. వీటిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలపై ఎక్కడైనా వేధింపులు జరిగితే వెంటనే స్పందించి ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థులు తమ హక్కులను తెలుసుకోవాలని చెప్పారు. అదే విధంగా సోషల్ మీడియా వినియోగంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనుమానాస్పద, అనుచిత ప్రవర్తనలు కనిపించనప్పుడు వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జెబీఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ ఆర్ జే గాయిత్రి, షీ టీం సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**ఇబ్రహీంపట్నంలో మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు యొక్క భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర డీజీపీ బత్తుల శివధర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం / నగరనిజం.**

# రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**వలిగొండ మండలం, వేములకొండ గ్రామంలో సామరస్య వాతావరణం**



వలిగొండ మార్చి13( నగర నిజం) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. లక్ష్మాపురం వాసి గొర్ల నరేష్ ఆధ్వర్యంలో ఈ ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముస్లిం సోదరులు ఉపవాస విరమణ చేసి ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ మాసం శాంతి, సౌభ్రాతృత్వం మరియు పరస్పర ప్రేమకు ప్రతీక అని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి పాల్గొనడం సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ ఎస్కే రసూల్ సాబ్, ఎండి దస్తగిరి, ఎస్కే ఇబ్రహీం, ఎండి షరీఫ్, ఎండి భాషీర్, ఎండి అబ్బు సలేం తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళన పేరిట పేదల ఇండ్లు కూలిస్తే సహించేది లేదు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు హెచ్చరిక**



హైదరాబాద్ మార్చ్ 13 (నగరనిజం న్యూస్ );మూసీ ప్రక్షాళన పేరిట పేదల ఇండ్లు కూలిస్తే సహించేది లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు హెచ్చరించారు. మూసీ ప్రాజెక్ట్‌పై తమ పార్టీకి వ్యతిరేకత లేదనీ, అయితే పేదల ఇళ్లు కూల్చడాన్ని వ్యతిరేకిస్తాం అని ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. మూసీపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు. మూసీ నది పునరుజ్జీవనం గానీ, మూసీ ప్రాజెక్టును గానీ తమ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకించలేదన్నారు. మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని, అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని, ఆ నీరు రైతులకు సాగునీటిగా ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నాయకులు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు తమ పార్టీ రకరకాల వ్యాఖ్యలు విమర్శలు చేస్తున్నారని ఆయన తెలిపారు. మూసీ నది తప్పకుండా పునరుజ్జీవనం కావాలని ఇప్పటికీ చెబుతున్నామని, కానీ 'గాంధీ సరోవర్' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం భావ్యం కాదన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదని, ఆ ఇళ్లను కూల్చకుండా కూడా మూసీని శుద్ధి చేయవచ్చని ఆయన తెలిపారు. సబర్మతి నదిని ఉదాహరణగా చెబుతూ మాట్లాడేవారు అసలు అక్కడ ప్రాజెక్టు ఎలా జరిగిందో తెలుసుకోవాలని సూచించారు. ఒకప్పుడు సబర్మతి కూడా మూసీలా కాలుష్యంతో, దుర్వాసనతో ఉండేదని గుర్తుచేశారు. నరేంద్ర మోదీ గారు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నర్మదా నది నుంచి నీటిని సబర్మతికి మళ్లించి, నదుల అనుసంధానం చేసి, ముందుగా నది శుభ్రపరిచారని చెప్పారు. గాంధీ సరోవర్ కోసం భూమి అవసరమైతే ప్రాజెక్టును రీ-అలైన్ చేసి ఒక్క ఇల్లు కూడా దెబ్బతినకుండా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. గాంధీ విగ్రహం నిర్మించాలనుకుంటే వెయ్యి అడుగులైనా, రెండువేల అడుగులైనా ఆకాశాన్ని తాకేలా నిర్మించొచ్చని, దానికి తమకు అభ్యంతరం లేదని తెలిపారు. దేశంలో గ్యాస్, ఆయిల్, డీజిల్, పెట్రోల్ దొరకవని ప్రజల్లో భయం సృష్టించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు. రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. జైశంకర్, ప్రధాని నరేంద్ర మోదీ సంబంధిత దేశాల నాయకులతో మాట్లాడి, భారతదేశానికి రావాల్సిన చమురు, గ్యాస్ సరఫరాలు హోర్ముజ్ జల సంధి ద్వారా అంతరాయం లేకుండా దేశానికి చేరేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. మన దేశం ఒకే ప్రాంతంపై ఆధారపడదని, దాదాపు 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచీ వస్తోందని చెప్పారు. అందువల్ల దేశంలో గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ కొరత ఉండదని రాంచందర్ రావు చెప్పారు.

# గంగా జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీక తెలంగాణ





**ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కేసిఆర్ పెద్దపీఠ**
**పటాన్చెరులో గత 27 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం హర్షనీయం..**
**తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ..**
**భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు**
**సబ్బండ వర్గాల సంక్షేమమే మా లక్ష్యం**
**ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం నిలిచిపోవాలని అల్లాను ప్రార్థించండి..**
**ముస్లింల సంక్షేమానికి సంపూర్ణ సహకారం**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు**
**భారీ సంఖ్యలో హాజరైన ముస్లిం సోదరులు, సీనియర్ నాయకులు**





నగర నిజం మార్చి 13 సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు గంగా జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీక తెలంగాణ రాష్ట్రమని.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట వేసిన మహోన్నత నేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ అన్నారు. గత 27 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కే దక్కిందని ప్రశంసించారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మహమ్మద్ అలీతో పాటు, శాసనమండలి మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహమూద్ అలీ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం రాష్ట్రంలోని ముస్లింల అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి మరువలేనిదని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ.. గొప్ప సెక్యులర్ వాదిగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నిలిచిపోతున్నారని అభినందించారు. సొంత నిధులతో ఆశీర్ఖానాలు, మసీదులు, దర్గాలు నిర్మించడం అభినందనీయమన్నారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం ముగిసిపోయేలా అల్లాను ప్రార్థించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో పుష్కలంగా వర్షాలు కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని కోరారు. నియోజకవర్గంలో కులం మతం ప్రాంతాలకు అతీతంగా పరమత సహనం పెంపొందిస్తున్నామని తెలిపారు. ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు..అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వైద్య ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం



రాయికల్ మార్చి 13 (నగర నిజం) ప్రపంచ వైద్య ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్, అందే రంజిత్, మోసరపు శ్రీధర్, మామిడాల ప్రణయ్, రియాన్ లను ఘనంగా సన్మానించారు. ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న సాంకేతి నిపుణుల సేవలను గుర్తిస్తుంది. నిశ్శబ్దంగా ఉంటూ, రోగ నిర్ధారణలో ఖచ్చి తత్వంతో వ్యవహరించే ల్యాబ్ నిపుణులను ఈరోజు అభినందిస్తూ , వారి కష్టాన్ని, నిబద్ధతను గౌరవించుకుంటారు. ప్రాముఖ్యత, వ్యాధుల నిర్ధారణ, చికిత్స మరియు నివారణలో రక్తం నమూనాలు, కణ జలాలను పరీక్షించే నిపుణుల కృషిని వేడుక చేసుకోవడం. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపల్లి రంజిత్, కోశాధికారి బెక్కంతిరుపతి, డయాబెటిక్ కోఆర్డినేటర్ బత్తిని భూమయ్య, డిసి మ్యకల రమేష్, చార్టెడ్ ప్రెసిడెంట్ మోర హన్మండ్లు , లయన్స్ క్లబ్ సభ్యులు, మచ్చ శేఖర్, సుధా వేణి మురళి, ఆడెపు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణకు ఘన సన్మానం



కుత్బుల్లాపూర్, 13 (నగర నిజం ప్రతినిధి):తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారిని ఇల్లంతకుంట నూతన సర్పంచ్ బృందం ఘనంగా సన్మానించింది. ఇల్లంతకుంట సర్పంచ్ ఎం. రాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయనకు శాలువా కప్పి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం. రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి చేరేలా తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఐలయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో బీసీ మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతపై సదస్సు

**ప్రముఖ సామాజిక సేవకురాలు "వీరబోయిన రజిత", "శ్రీమంతుల ప్రగతి గౌడ్"**





ఎల్బీనగర్, మార్చి 13 (నగర నిజం): హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో "ఆదర్శ కిరణం" ఆధ్వర్యంలో బీసీ మహిళల సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ సాధికారతపై నిర్వహించిన సదస్సు ఘనంగా జరిగింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి మహిళా నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకురాలు "వీరబోయిన రజిత", "శ్రీమంతుల ప్రగతి గౌడ్" ముఖ్య అతిథులుగా పాల్గొని బీసీ మహిళల సాధికారతకు సంబంధించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. బీసీ మహిళలు సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ రంగాల్లో మరింతగా ముందుకు రావాలని, నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం మహిళలు విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో విశేషంగా రాణిస్తున్నప్పటికీ, ఇంకా అనేక అవకాశాలు మహిళలకు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా బీసీ వర్గాల మహిళలు తమ హక్కులు, అవకాశాలపై అవగాహన పెంపొందించుకుని సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ సదస్సులో రాష్ట్ర స్థాయి ప్రముఖులు, మహిళా సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తకోటలో సన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

# - టిబి రోగులకు ఉచితంగా న్యూట్రిషన్ కిట్ల పంపిణీ-

**ట్రస్ట్ శిబిరంలో ముఖ్య అతిథులుగా హాజరైన కలెక్టర్ ఆదర్శ సురభి**
**ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**






వనపర్తి జిల్లా : నగర నిజం మార్చి 13 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నాడు సన చారిటబుల్ ట్రస్ట్, ఆధ్వర్యంలో ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మరియు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. వీరితోపాటు సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురభి సత్తయ్య, నరసమ్మ, ఎం ఎన్ జె అస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారిని ముందుగా పరీక్షల తో గుర్తించడం ద్వారా ప్రాణాపాయాన్ని నివారించగలమని తెలిపారు. మహిళల్లో సాధారణంగా సంభవించే రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ మహమ్మారిని పరీక్షలు ద్వారానే గుర్తించగలమని తెలిపారు. “ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక”లో భాగంగా జిల్లాలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయయంలో సన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టడం సంతోషకర విషయం అన్నారు. కొత్తకోట, మదనాపూర్, ఆత్మకూరు మండలాల పరిధిలోని ముఖ్యంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మరియు 35 ఏళ్లు పైబడిన మహిళలు ఈ శిబిరాన్ని ఉపయోగించుకుని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో వేల రూపాయలు ఖర్చయ్యే ఈ పరీక్షలను ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆస్పత్రి నిపుణులైన వైద్యులతో, సన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా అందించడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. డయాబెటిస్ వంటి ఇతర ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా మిషన్ మధుమేహ దృష్టి కార్యక్రమంలో భాగంగా రేటినొపతి స్క్రీనింగ్ కూడా చేస్తున్నట్లు దాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. 35 ఏళ్లు పైబడిన మహిళలందరూ ఈ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని వినియోగించుకొని విజయవంతం చేయాలని సూచించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం కార్యక్రమం కోసం కొత్తకోటను ఎంపిక చేసిన జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. మానవత్వంతో ముందుకు వచ్చి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్న సన చారిటబుల్ ట్రస్ట్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని, క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆయన కోరారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారెవరు భయపడకుండా ఉండాలని, అటువంటి వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని చికిత్స చేయిస్తామని హామీ ఇచ్చారు. మహిళల్లో సంభవించే రొమ్ము క్యాన్సర్ మహమ్మారి ముప్పును తొలి దశలోనే గుర్తించి చికిత్స చేయించుకోవడం ద్వారా ముప్పును నివారించగలమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమాచారం ట్రస్ట్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు. సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురభి సత్తయ్య, నరసమ్మలు మాట్లాడుతూ మహిళల్లో క్యాన్సర్ పైన అవగాహన తప్పనిసరిగా ఉండాలని సూచించారు. క్యాన్సర్ మహమ్మారి ముప్పును ముందస్తుగా గుర్తించడం ఎంతో ముఖ్యమని తెలియజేశారు. స్క్రీనింగ్ చేయించుకోవడానికి మహిళలు ఎవరు భయపడవద్దని పరీక్షల ద్వారానే తెలుసుకొని చికిత్సకు వెళ్లడం మంచి పరిణామం అని తెలియజేశారు. ఇంట్లో ఆడవాళ్లు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు. తమకు క్యాన్సర్ బాధితుల ఇబ్బంది ఎలా ఉంటుందో తెలుసు కనుకనే గత ఆరేళ్ల నుంచి సన ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.టీబీ పేషెంట్లకు సనా ట్రస్ట్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్ల అందజేత సనా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తకోటలోని టీబీ రోగులకు రెండు నెలలకు సరిపడా న్యూట్రిషన్ కిట్లను ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సమక్షంలో అందజేశారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో వారికి న్యూట్రిషన్ కిట్ల విషయంలో మరింత సహకారం కూడా అందజేస్తామని వ్యవస్థాపకులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని శాలువా, మెమెంటో తో సత్కరించారు. అనంతరం ప్రభుత్వం తరఫున సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సత్తయ్య, నరసమ్మలను శాలువాతో ఎమ్మెల్యే సత్కరించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ సునీత పల్లవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్, మున్సిపల్ కమిషనర్ సైదులు, తహసిల్దార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

**సాహిత్య లోకానికి మొల్ల ఆదర్శం**
**తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 13:కవయిత్రి మొల్ల కళావేదిక బాలల మాస పత్రిక “మొలక” సంయుక్తంగా వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు – 2026 అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. కవయిత్రి మొల్ల కళావేదికపై జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ కవులు, రచయితలు, సామాజిక వేత్తలు పాల్గొని మొల్ల రామాయణకర్త మొల్ల స్మరించుకున్నారు.ఆమె చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ , తెలుగు సాహిత్యంలో మొల్ల ధ్రువతారగా నిలిచారని, ఆమె స్ఫూర్తితో నేటి తరం మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో చక్కని సంస్కృతి అలవరుస్తుందని వేదిక చేస్తున్న కృషిని అభినందించారు. ప్రముఖ కవయిత్రి ఆకెళ్ల వెంకట సుబ్బలక్ష్మిని ముఖ్య అవార్డు గ్రహీతగా ఘనంగా సత్కరించారు. ఆమె ప్రసంగిస్తూ మొల్ల సాహిత్య పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.సిరిపురం చెందిన ప్రముఖ రచయిత్రి వాసర చెట్ల జయంతి కూడా మొల్ల అవార్డు ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో అభినయ మొల్ల చిన్నారి వేషధారణతో అందరినీ అలరించింది. రఘుకుల చిలక అనే పాటతో విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కవయిత్రి మొల్ల కళావేదిక తాండూర్ అధ్యక్షులు కేవీఎం వెంకట్, సత్యం, గాజుల బస్వరాజ్, శ్రీనివాస్ చారి, బాలకృష్ణ ఎంపీటీ శంకరమ్మ దంపతులు,గోవింద్ రావు, ప్రకాష్, ఆనందం, సురేష్ ప్రభు తాండూరు పట్టణంలోని 18 పాఠశాలమొల్లా సాహిత్యంపై వ్యాసరచనలో గెలుపొందిన 60 మంది విద్యార్థులకు మెమొంటో సర్టిఫికెట్స్ తో బహుమతులు ప్రధానం చేశారు.మొలక పత్రిక సంపాదకులు, నిర్వాహకులు సాహిత్యకారులను గౌరవించుకోవడం తమ అదృష్టమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కవులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జడ్చర్లలో నూతన పూరపాలక సంఘం భవనం పారంభం

## ఇప్పపువ్వు సారా అంశంపై అసెంబ్లీలో చర్చిస్తాం..మంత్రి జూపల్లి కృష్ణారావు





మహబూబ్నగర్ జిల్లా నగర నిజం మార్చి 13(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) : జడ్చర్ల పట్టణంలోని శుక్రవారం నాడు పూరపాలక సంఘం భవనం ను ప్రారంభనికి ముఖ్య అతిథులు హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఇప్ప పువ్వు సారా పై చేసిన వాఖ్యలు, అభిప్రాయాల పై లోతుగా అధ్యయనం చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ విషయం గా అసెంబ్లీ లో కూడా సమగ్రంగా చర్చిస్తామని వెల్లడించారు.ఇప్ప పువ్వు ఆరోగ్యానికి చాలా మంచిదని, ఇప్ప పువ్వు తో చేసే సారా తాగి గతంలో మన పూర్వీకులు వందేళ్లు బతికారని, బ్రిటిష్ పాలకులు వారి స్వార్థం తో నిషేధించిన ఇప్ప పువ్వు సారా ను మళ్లీ తీసుకురావాలని, దీనివల్ల అటు ప్రభుత్వానికి ఇటు గిరిజనులకు కూడా పెద్ద ఎత్తున ఆదాయం వస్తుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇటీవల చేసిన వాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనానికి దారి తీసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు జడ్చర్ల లో నూతన పురపాలక సంఘం భవన ప్రారంభానికి విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు ను మీడియా ప్రతినిధులు అనిరుధ్ రెడ్డి ఇప్ప పువ్వు సారా పై చేసిన వాఖ్యల గురించి ప్రశ్నించగా ఆయన సానుకూలంగా స్పందించారు. అనిరుధ్ రెడ్డి ఇప్ప పువ్వు సారా పై తాను చేసిన పరిశోధన కు సంబంధించిన పత్రాన్ని కూడా తనకు ఇచ్చారని దానిని నిపుణులకు ఇచ్చి విశ్లేషణ చేయిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే అనిరుధ్ ఈ విషయం గా వెలిబుచ్చిన అభిప్రాయాల పై లోతుగా అధ్యయనం చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సాంప్రదాయ మద్యం తయారీ పై ప్రపంచం లో ఏం జరుతోందో చెప్పారని, ఇప్ప పువ్వు సారా అధికారింగా విక్రయిస్తున్న రాష్ట్రాలు, ఇప్ప పువ్వు సారా ను కంట్రీ లిక్కర్ గా కాకుండా ఇండియన్ మేడ్ లిక్కర్ గా అనుమతించిన గోవా రాష్ట్రం గురించి కూడా తెలిపారని మంత్రి వివరించారు. అసెంబ్లీ లో కూడా ఇప్ప పువ్వు సారా పై సమగ్రంగా చర్చిస్తామని, అందరి అభిప్రాయాలు పరిగణ లోకి తీసుకొని ఒక నిర్ణయానికి వస్తామని చెప్పారు. అయితే ఈ దశ లో ఇప్ప పువ్వు సారా పై తాను ఇంత కంటే ఎక్కువ మాట్లాడడం భావ్యం కాదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.రూ.4.33 కోట్ల తో మున్సిపల్ ఆఫీస్ నిర్మాణం జడ్చర్ల మున్సిపాలిటీలో రూ.4.33 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన మున్సిపాలిటీ భవనాన్ని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడానికి ఆధునిక సౌకర్యాలతో ఈ నూతన మున్సిపాలిటీ భవనాన్ని నిర్మించామని చెప్పారు. ఈ భవనం ద్వారా ప్రజలకు పరిపాలనా సేవలు మరింత వేగంగా మరియు సౌకర్యవంతంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ శుభ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు, సిబ్బందికి నూతన వస్త్రాలను మంత్రి చేతుల మీదుగా ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# దళిత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, యాలాల మండల మాజీ అధ్యక్షుడికి ఎమ్మెల్యే సమక్షంలో అవమానం



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 13:వికారాబాద్ జిల్లా యాలాల్ మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు, మండల సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు హాజరైనారు.సమావేశం ప్రారంభం కాగానే పలువురు నాయకులు, సర్పంచ్ లు మాట్లాడారు. మరోవైపు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయ్యాగళ్ళ భీమయ్యకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా ఉండడం పట్ల ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు, పలువురు పార్టీ నాయకులు తీవ్ర అభ్యంతరం, అసహనం వ్యక్తం చేశారు. ఇదిలావుండగా.. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలోనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయ్యాగాళ్ళ భీమయ్యకి అవమానం కలుగడంతో పలువురు ఒకింత ఆశ్చర్యానికి గురైనారు.

పార్టీ సీనియర్ నాయకుల పట్ల సమావేశంలో వ్యవహరించిన తీరుపై పలువురు పెదవి విరుస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి యాలాల్ మండలం నుంచి వెన్నుముకగా ఉండి భారీ మెజార్టీ అందించిన నాయకుడు భీమయ్యకి ఇలా అవమానం జరగడం దురదృష్టకరమని మరికొంత మంది పేర్కొంటున్నారు. మొదటి నుంచి ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు అమోఘం అని గుర్తు చేశారు. ఇకనైనా.. పార్టీ అధిష్టానం దృష్టిసారించి, భవిష్యత్ లో ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చెరువులో పడి మృతి చెందిన భీమేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఆర్థిక సాయం అందించిన- అండగా ఉంటామని హామీ

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



మహబూబ్నగర్ జిల్లా నగర నిజం మార్చి 13 జడ్చర్ల నియోజకవర్గంలో ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన జడ్చర్ల మున్సిపాలిటీ నాగసాల 5వ వార్డ్ కి చెందిన భీమేష్ కుటుంబాన్ని శుక్రవారం నాడు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి భీమేష్ మృతిపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఇలాంటి దుర్ఘటన వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ తన సహాయం ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం మృతుడి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.50,000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య హాస్పిటల్ ఎండీ డాక్టర్ శరత్ చంద్రకుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన యాలాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అయ్యగాళ్ళ భీమయ్య



నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చి 13 :వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో ఆదిత్య హాస్పిటల్ ఎండి డాక్టర్ శరత్ చంద్రకుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యాలాల్ మండల పార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యాలాల మండల్ మాజీ అధ్యక్షుడు అయ్యా గాళ్ళ భీమయ్యతో పాటు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఎంతోమంది నిరుపేదలకు వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఆదిత్య హాస్పిటల్ ని స్థాపించి రోగులకు ఆప్యాయంగా పలకరిస్తూ వైద్యాన్ని అందిస్తూ పేదల డాక్టర్ గా పేరు పొందారని అన్నారు. పేదలకు వైద్య సేవలు అందించాలని వైద్య రంగానికే వన్నెతెచ్చరని పలువురు ప్రశంషించారు.ఈ కార్యక్రమంలో యాలాల మండల్ ఎస్సి సెల్ అధ్యక్షులు పగిడిపల్లి నర్సింలు, చెన్నారం మాజీ సర్పంచ్ మల్లయ్య, తదితర నాయకులు ఉన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పానుగల్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సి. కురుమయ్య

**మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీని కలిసిన నూతన ఎస్సై**

**ప్రజలకు అందుబాటులో ఉండి సేవాభావంతో పనిచేయాలి పోలీస్ అంటే ప్రజలకు నమ్మకం కలిగే విధంగా పని చేయాలని ఎస్సై కి సూచించిన**

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.**



వనపర్తి జిల్లా : నగర నిజం మార్చి–13:(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) :పానుగల్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సి. కురుమయ్య శుక్రవారం నాడు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు అధికారులు నీతి, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించాలి అని సూచించారు. ప్రజలు పోలీసులపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఎస్సైకి సూచించారు.నూతన ఎస్సై సి. కురుమయ్య గతంలో మహబూబ్ నగర్ సీసీఎస్ ఎస్సైగా విధులు నిర్వహించి, బదిలీపై పానుగల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు.ఇప్పటివరకు పానుగల్ ఎస్సైగా పనిచేసిన శ్రీనివాసులు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ...పానుగల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అత్యంత కీలకం అని తెలిపారు. చట్ట పరిరక్షణలో ప్రజలతో కలిసి ముందుకు సాగుతూ సమర్థవంతమైన పోలీసింగ్ అందిస్తానని పేర్కొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



మెదక్ బ్యూరో: నగర నిజం: మార్చి 13 ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు– కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణ సంబంధిత మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.అదనపు కలెక్టర్ – నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరితగతిన మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా డూప్లికేట్ ఓట్ల తొలగింపుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరం

**ఎవరైనా డబ్బులు తీసుకుంటే చర్యలు తప్పవు**

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**








నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చి 13 :పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరం లాంటిదని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూర్ నియోజకవర్గం లోని యాలాల, తాండూర్, బషీరాబాద్ తదితర మండలాల పరిధిలోని లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు చేతులు మీదుగా అందజేశారు.రెండు కోట్ల 70 లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు పొందే వారు ఎవరికి కూడా నయాపైసా ఇవ్వ వద్దన్నారు. ఎవరైనా డబ్బులు అడిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, మెంబర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహావీర్ ఐస్ పార్లర్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడి

**గడువు ముగిసిన ఆహార పదార్థాల విక్రయం**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**




మెదక్ బ్యూరో :నగర నిజం: తూప్రాన్, మార్చి 13.మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద ఉన్న మహావీర్ ఐస్ పార్లర్ పై శుక్రవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులతో కలిసి మెరుపు దాడి చేసి తనిఖీలు చేపట్టారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలను నిల్వ ఉంచి విక్రయించడాన్ని గుర్తించి యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తూప్రాన్ ఎస్ ఐ గంగరాజు తెలిపారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తూప్రాన్ ఎస్ ఐ గంగరాజు, ఏ ఎస్ ఐ లక్ష్మీ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ సంయుక్తంగా స్థానిక బేకరీపై అకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సమయంలో గడువు ముగిసిన పలు ఆహార పదార్థాలను నిల్వ ఉంచి విక్రయానికి సిద్ధంగా ఉంచినట్లు అధికారులు గుర్తించారు. అనంతరం స్వతంత్ర మధ్యవర్తుల సమక్షంలో పంచనామా నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నారు.ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా స్వాధీనం చేసిన గడువు ముగిసిన ఆహార పదార్థాలను అక్కడికక్కడే నాశనం చేశారు. సంబంధిత ఆహార భద్రత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్ ఐ గంగరాజు తెలిపారు. ఈ ఘటనలో మహావీర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించి గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల, రంజాన్ కిట్లు పంపిణీ

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**16వ వార్డ్ కౌన్సిలర్ నార శ్రీలత శ్రీకాంత్**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చి 13 :: వికారాబాద్ జిల్లా తాండూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తాండూర్ మండలం, తాండూర్ పట్టణానికి చెందిన 133 మంది లబ్ధిదారులకు రూ. 1,33,15,428/– విలువ గల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అలాగే 16వ వార్డు కౌన్సిలర్ నారా శ్రీలత శ్రీకాంత్ ఆధ్వర్యంలో వార్డుకు చెందిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది.అదే విధంగా వార్డులోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ కిట్లు కూడా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక సర్వే 2026 ట్యాబ్స్ ద్వారా డేటా సేకరణ

**మెదక్ జిల్లా ప్రజలందరూ సహకరించాలి**

**ముఖ్య ప్రణాళిక అధికారి సిహెచ్, సురేష్**

**సామాజిక ఆర్థిక సర్వే 2026 జనవరి నుండి 2026 డిసెంబర్ వరకు నిర్వహించబడుతుందని ప్రజలందరూ సహకరించాలని ముఖ్య ప్రణాళిక అధికారి . సిహెచ్ సురేష్ చెప్పారు.**



మెదక్ బ్యూరో: నగర నిజం :మార్చి 13మండల ప్రణాళిక మరియు గణాంక అధికారులకు శిక్షణ తరగతులు మెదక్ జిల్లా సిపిఓ కార్యాలయంలో సిపిఓ శ్రీ సిహెచ్.సురేష్ మరియు ఎస్వో బి. పద్మజ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి సిహెచ్ సురేష్ మాట్లాడుతూ సామాజిక ఆర్థిక ఈ సర్వే ద్వారా దేశంలోని ఉపాధి, నిరుద్యోగిత స్థితిగతులు, కార్మిక శక్తి పరిస్థితులు, నమోదు కాని పారిశ్రామిక, వాణిజ్య సేవా రంగాల ఆర్థిక అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, ఆ డేటా ఆధారంగా వివిధ విధాన రూపకల్పనలు జాతీయ గణాంకాలు సిద్ధీకరణకు మద్దతు అందించడానికి ఈ సర్వే నిర్వహించబడుతోంది. అని వివరించారు.సర్వే ముఖ్య లక్ష్యాలు: వివరిస్తూ– ఉపాధి, నిరుద్యోగిత స్థితిగతులు తెలుసుకోవడం –కార్మిక శక్తి పరిస్థితులు అంచనా వేయడం నమోదు కానివి అనగా ఆసంఘటిత రంగం (ప్రభుత్వ చట్టాలు, ఫ్యాక్టరీల చట్టం, కనీస వేతనాల చట్టం, ఇతర ప్రభుత్వ రిజిస్ట్రేషన్స్ లేనటువంటివి) పారిశ్రామిక, వాణిజ్య మరియు సేవా రంగాల ఆర్థిక అంశాల సమాచారం సేకరించడం. ఉంటుందన్నారు.మెదక్ జిల్లాలో జరిగే సామాజిక సర్వేకు ప్రజలందరూ సహకరించి, ఖచ్చితమైన గణాంకాలు సిద్ధం చేయడంలో సహకరించాలన్నారు.అంతకుముందు ఫీల్డ్ సిబ్బందికి ట్యాబ్స్ అందించారు –ట్యాబ్స్ ద్వారా డేటా సేకరణ ప్రక్రియ శిక్షణ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గణాంక అధికారి శ్రీమతి బి.పద్మజ, ఉప గణాంక అధికారులు బి.రవి, యం. శ్రీనివాస్, పి. జ్యోతి మరియు జిల్లాలోని మండల ప్రణాళిక మరియు గణాంక అధికారులు పాల్గొన్నారు.

# మనోహరాబాద్‌లో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై వినతి పత్రం



**గ్రీన్ ఛానల్ ద్వారా నెలనెలా జీతాలు చెల్లించాలని డిమాండ్**

**నాలుగు నెలలుగా జీతాలు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన**

**కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బకాయి జీతాలు చెల్లించాలని వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్.**



మెదక్ బ్యూరో: నగర నిజం :మనోహరాబాద్, మార్చి 13:తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికులకు పాత విధానంలోనే గ్రీన్ ఛానల్ ద్వారా నెలనెలా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మనోహరాబాద్ మండలంలోని మనోర హోటల్ వద్ద తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పైళ్ల గణపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ మరియు గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది కలిసి ఈ వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 12,729 గ్రామపంచాయతీలలో 60 వేల మందికి పైగా గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలలుగా వారికి జీతాలు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. పారిశుధ్య కార్మికులు గ్రామాలు, పట్టణాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ సేవ చేస్తున్నారని, అలాంటి కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం అన్యాయమని మండిపడ్డారు.జీతాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తినడానికి కూడా కష్టంగా మారిందని పేర్కొన్నారు. వెంటనే బకాయి ఉన్న నాలుగు నెలల జీతాలను చెల్లించి, పాత విధానంలోనే గ్రీన్ ఛానల్ ద్వారా నెలనెలా జీతాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నగరనిజం



# మెదక్ జిల్లాల్లో గృహావసరాలకు ఎల్.పి.జి సిలిండర్ల ఎలాంటి కొరత లేదు





మెదక్ బ్యూరో : నగర నిజం: 13 మార్చి-2026 జిల్లాలో 3,84373 కనెక్షన్లు కలవు 16 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా వంట గ్యాస్ సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు నెంబర్.9391942254హోటల్స్, రెస్టారెంట్లలో అక్రమ గ్యాస్ నిల్వలపై దాడులు నిర్వహించి 44 సిలిండర్లను సీజ్ చేసాం.సోషల్ మీడియాలో గ్యాస్ లేదని వదంతులు సృష్టిస్తే కేసులు చేస్తాం ప్రజలు అనవసరంగా ఆందోళన చెంది అవసరానికి మించి అడ్వాన్సు గా బుకింగ్ చేసుకోవద్దుమెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్మెదక్ జిల్లాల్లో గృహావసరాలకు ఎల్.పి.జి సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కలెక్టరేట్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు,జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3,84373 కనెక్షన్లు కలవని16 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందన్నారు హోటల్స్, రెస్టారెంట్లలో అక్రమ గ్యాస్ నిల్వలపై దాడులు నిర్వహించి 44 సిలిండర్లను సీజ్ చేసాం. అని వెల్లడించారు.ప్రజలు అనవసరంగా ఆందోళన చెంది అవసరానికి మించి అడ్వాన్సు గా బుకింగ్ చేసుకోవద్దనీ జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లాలో గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా సాధారణంగా మరియు నిరంతరాయంగా కొనసాగుతోందని తెలిపారు.. ప్రభుత్వ హాస్పిటల్లో, హాస్టల్లో, ఓల్డ్ ఏజ్ హోమ్ లో, పాఠశాలల్లో, అత్యవసర సేవలలో గ్యాస్ కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు.అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేశామన్నారు.అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామన్నారుజిల్లా వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ సమస్యలు ఉంటే 9391942254 నెంబర్ ను సంప్రదించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.జిల్లాలో ఎక్కడైనా గ్యాస్ సరఫరాలో అంతరాయం కలిగే పరిస్థితులు లేదా అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించిన పక్షంలో, సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.వినియోగదారుల హక్కులను పరిరక్షించడం మరియు పారదర్శకంగా సేవలు అందించడం ప్రతి గ్యాస్ ఏజెన్సీ యొక్క బాధ్యతగా గుర్తు చేశారు ప్రజలు గ్యాస్ కొరతపై వస్తున్న అపోహలను నమ్మకూడదని, జిల్లాలో గ్యాస్ నిల్వలు మరియు సరఫరా పూర్తిగా సమృద్ధిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు, ఆలస్యం లేదా ఇబ్బందులు ఎదురైన సందర్భంలో సంబంధిత అధికారులకు లేదా గ్యాస్ ఏజెన్సీలకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరచవచ్చునికలెక్టర్ వెల్లడించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో గ్యాస్ కొరత ఉందని వదంతులు పుట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు కూడా గ్యాస్ బుకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్యాస్ బుకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండి ఎలాంటి లింక్ లు వచ్చిన ఓపెన్ చేయకుండా తగు జాగ్రత్తలు వహిస్తూ సైబర్ క్రైమ్ కు గురి కావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, ఏపీఆర్ఓ బాబురావు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# .ముట్లకుంట సంగమేశ్వర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

ఎస్ ఐ చైతన్య కిరణ్







రాయికోడ్, మార్చ్ 13,(నగరనిజం): దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ప్రజా సేవ అని స్థానిక ఎస్ ఐ చైతన్య కిరణ్ అన్నారు.మండల కేంద్రమైన రాయికోడ్ లో శుక్రవారం మొట్లకుంట సంగమేశ్వర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విట్టల్, స్థానిక ఎస్ ఐ చైతన్య కిరణ్ , మాజీవరం వైస్ చైర్మన్ తుకారం, చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవికాలంలో తీవ్రమైన ఎండలు ఉండడం వలన ప్రయాణికులకు దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సమాజంలో మానవసేవే మాధవ సేవ అని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేశం, గ్రామ పెద్దలు విట్టల్ రావు కులకర్ణి , సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు







కొత్తపేట, మార్చి 13 (నగర నిజం): రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కాలనీ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉపేందర్ రెడ్డి కేక్ కట్ చేసి అక్కడికి విచ్చేసిన అందరికీ పంపిణీ చేశారు. పలువురు అభిమానులు ఆయనకు గజమాలలు వేసి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన మహిళలకు చీరల పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు ఆయన స్వయంగా భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, మహిళలు మాట్లాడుతూ ఉపేందర్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకుని నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల సందర్భంగా టపాకాయలు పేల్చి పండుగ వాతావరణం నెలకొల్పారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ లిబండి మధుసూదన్ రావు,తలాట రమేష్ నేత, సురేష్, ముప్పిడి లింగస్వామి గౌడ్,బొడ్డుపల్లి మహేందర్, జ్ఞానేశ్వర్ యాదవ్,శేఖర్ ముదిరాజ్,పగడాల శ్రీశైలం, కళ్యాణ్ యాదవ్, రామారావు, నర్సింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, పెద్ద పూర సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిలుక ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేపా భాస్కర్ రెడ్డి





ఆర్కే పురం, మార్చి13(నగర నిజం) ఆర్కే పురం డివిజన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆర్కే పురంలోని తన నివాసంలో అభిమానులు, కార్యకర్తల మధ్య శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి భారీ గజ మాలవేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా చిలుక ఉపేందర్ రెడ్డి దంపతులు స్థానిక మహిళలకు, పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ..తన పుట్టినరోజు వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పలువురు అభిమానులు మాట్లాడుతూ.. స్నేహశీలి,మృదు స్వాబావి, ఆపద అంటే ముందుండే వ్యక్తి, కల్మషం లేని ప్రజా నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి అని వారు నిండు నూరేళు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ప్రజల సేవకై ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, ఎన్టీఆర్ నగర్ అధ్యక్షులు ముప్పిడి లింగస్వామి, ఖిల్లా మైసమ్మ టెంపుల్ చైర్మన్ సురేందర్ కుమార్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్, కాలనీ వాసులు ప్రత్యేకంగా హాజరై ఉపేందర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# హైదరాబాదులో బీసీ మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతపై సదస్సు

ప్రముఖ సామాజిక సేవకురాలు "వీరబోయిన రజిత", "శ్రీమంతుల ప్రగతి గౌడ్"





ఎల్బీనగర్, మార్చి 13 (నగర నిజం): హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో "ఆదర్శ కిరణం" ఆధ్వర్యంలో బీసీ మహిళల సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ సాధికారతపై నిర్వహించిన సదస్సు ఘనంగా జరిగింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి మహిళా నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకురాలు "వీరబోయిన రజిత", "శ్రీమంతుల ప్రగతి గౌడ్" ముఖ్య అతిథులుగా పాల్గొని బీసీ మహిళల సాధికారతకు సంబంధించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. బీసీ మహిళలు సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ రంగాల్లో మరింతగా ముందుకు రావాలని, నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం మహిళలు విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో విశేషంగా రాణిస్తున్నప్పటికీ, ఇంకా అనేక అవకాశాలు మహిళలకు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా బీసీ వర్గాల మహిళలు తమ హక్కులు, అవకాశాలపై అవగాహన పెంపొందించుకుని సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ సదస్సులో రాష్ట్ర స్థాయి ప్రముఖులు, మహిళా సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఎస్3 ఈవెంట్స్ ప్రీమియం లైఫ్‌స్టైల్ , ఫ్యాషన్ ఎగ్జిబిషన్ ప్రారంభం







ఎల్బీనగర్, మార్చి 13 (నగర నిజం) హైదరాబాద్‌లోని కొత్తపేట ప్రాంతంలో ప్రీమియం లైఫ్‌స్టైల్ & ఫ్యాషన్ ఎగ్జిబిషన్ నేడు ప్రారంభమైంది. "ఎస్3 ఈవెంట్స్" ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్ సీజన్ 7 మార్చి 14 మరియు 15 తేదీలలో జరుగుతుంది. ఈ ప్రదర్శన కొత్తపేటలోని స్వేతా గార్డెన్స్, మారుతి నగర్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో దుస్తులు, జ్యువెలరీ, ఫుడ్ స్టాల్స్, వినోద కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండే ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితంగా కల్పించారు. అలాగే సందర్శకుల కోసం ప్రత్యేకంగా "మెగా లక్కీ డ్రా" కూడా ఏర్పాటు చేశారు. షాపింగ్ చేయడానికి వచ్చిన వారికి ఆకర్షణీయమైన బహుమతులు గెలుచుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులు ఒకే చోట అందుబాటులో ఉండటంతో ఈ ఎగ్జిబిషన్‌కు మంచి స్పందన లభిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

కొండిగారి రాములు మరణం రాష్ట్రానికి తీరనిలోటు – ఒరుగంటి యాదయ్య

నగరనిజం

14 శనివారం,మార్చి,2026

# ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు భౌతిక కాయానికి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర జిల్లా స్థాయి నేతలు







రాజేంద్రనగర్, మార్చి 13(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు ఆకస్మిక మరణం సీపీఐ పార్టీకే కాకుండా రాష్ట్రానికే తీరని లోటు వంటిదని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు ఓరుగంటి యాదయ్య పేర్కొన్నారు. గొంతులో ప్రాణం ఉన్నంతవరకు సీపీఐ సీనియర్ నేతగా, ఎమ్మెల్యేగా సాదాసీదా జీవితం గడిపిన కొండిగారి రాములు జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శనీయమని ఓరుగంటి యాదయ్య అభిప్రాయపడ్డారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే , సీపీఐ సీనియర్ నేత కొండిగారి రాములు ఆకస్మిక మరణం నేపథ్యంలో శుక్రవారంనాడు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య, టి రామకృష్ణ, తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి, రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్, సీపీఐ గండిపేట మండల కార్యదర్శి శాతం మల్లేష్ తదితర నేతలు ఇబ్రహీంపట్నం వద్ద కొండిగారి రాములు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య.... సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన కొండిగారి రాములు....ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం అభినందనీయమని చెప్పారు. పార్టీ సీనియర్ నేతగా, ఇబ్రహీంపట్నం ప్రాంత మాజీ ఎమ్మెల్యేగా కొన్న ఊపిరి వరకు సాధారణ జీవితం గడిపిన కొండిగారి రాములు జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శనీయమని ఓరుగంటి యాదయ్య అభిప్రాయపడ్డారు. కొండిగారి రాములు ఆఖస్మిక మరణం సీపీఐ పార్టీకే కాకుండా రాష్ట్రానికి తీరని లోటు వంటిదని ఆయన పేర్కొన్నారు. కొండిగారి రాములు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్న యాదయ్య.... రాములు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొండిగారి రాములు అమర్ రహే.... సాధిస్తాం సాధిస్తాం కొండి గారి రాములు ఆశయాలను సాధిస్తాం అంటూ కమ్యూనిస్టు నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# ఆర్కేపురంలో ఘనంగా ఆదిత్య ఫ్రెష్ ఫ్రూట్ జ్యూస్ అండ్ చాట్ బండర్ ప్రారంభోత్సవం




ఆర్కేపురం/నగర నిజం : ఆర్కేపురం నారాయణ స్కూల్ ఎదురుగా ప్రొప్రైటర్ గౌతమ్ నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య ఫ్రెష్ ఫ్రూట్ జ్యూస్ అండ్ చాట్ బండర్ లో ఫ్రెష్ జ్యూస్, చాట్ వండర్ లభిస్తుంది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ గౌతం మాట్లాడుతూ మా వద్ద అన్ని రకాలైన ఫ్రెష్ ఫ్రూట్ జ్యూస్ అండ్ మిల్క్ షేక్స్, చాట్ బండర్ సుచి శుభ్రతతో అందుబాటు ధరలో లభిస్తున్నాయని అన్నారు. మావి మొత్తం మూడు బ్రాంచ్లు ఉన్నాయని అన్నారు. సమ్మర్ లో మంచి ఫ్రూట్ జ్యూస్ అందించాలనే లక్ష్యంతో ఇక్కడ ఏర్పాటు చేసామని అన్నారు. కావున ఒక్కసారి ఇక్కడకి విచ్చేసి మా ఫ్రూట్ జ్యూస్ ను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9030115207 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.




# మోహన్ నగర్ ప్రజానీవాస్ ఫేస్ 1మ్యాక్స్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు, సామఖ్య వార్షికోత్సవ వేడుకలు



మోహన్ నగర్/నగర నిజం : మోహన్ నగర్ ప్రజానీవాస్ ఫేస్ 1మ్యాక్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా సామఖ్య వార్షికోత్సవ వేడుకలు వైభవపేతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆట పాటల పోటీలు, గేమ్స్, మహిళలకు టేబుల్ టెన్నిస్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ముందుగా అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి ఇక్కడ మహిళా దినోత్సవ వేడుకలు, సమాఖ్య వార్షికోత్సవ వేడుకలు ఎంతో కనుల పండుగగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే సదుద్దేశంతో ప్రోత్సహించాలనే ఆకాంక్షతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళ గొప్పతనాన్ని గురించి వివరించారు. ఈ వేడుకల్లో దాదాపుగా 300 మంది పైగా మహిళలు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. అట్లాగే లోన్లు తీసుకున్న మహిళలు స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తదనంతరం అందరికీ భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కే. స్వాతి, వైస్ ప్రెసిడెంట్ ఏ. పావని, జనరల్ సెక్రటరీ డి. రత్నావతి, జాయింట్ సెక్రటరీ జగదీశ్వరి, ట్రెజరర్ పార్వతి తదితర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు హాల్ టికెట్లు నిరాకరణపై స్వేరోస్ నాయకుల ఆందోళన



**లాలాపేట, 14 మార్చి (నగర నిజం) : ఫీజు చెల్లించలేదనే కారణంతో పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా నిరాకరించడం సరైంది కాదని స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను అన్నారు. శుక్రవారం లాలాపేటలోని ఫ్రోబెల్స్ పాఠశాల వద్ద స్వేరోస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.పేద విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా పాఠశాల యాజమాన్యం మొండి వైఖరి ప్రదర్శించిందని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా విద్యా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అధికారుల ఆదేశాల మేరకు పాఠశాల యాజమాన్యం ఎట్టకేలకు విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేసింది.ఈ సందర్భంగా కుమార్ షాను మాట్లాడుతూ ఫీజుల పేరుతో విద్యార్థుల విలువైన జీవితాలతో చెలగాటం ఆడవద్దని సూచించారు. ఫీజులకు సంబంధించిన సమస్యలు ఉంటే తల్లిదండ్రులతో చర్చించి సామరస్యంగా పరిష్కరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కత్తి వెంకటేష్, రమేష్, మధు, అశోక్, జితేందర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.**